క్లుప్తంగా

సేవలే గుర్తింపునిస్తాయి



బదిలీపై వెళ్లిన వారిని సన్మానిస్తున్న ఎంపీపీ, అధికారులు

సారవకోట: ఉద్యోగులు ప్రజలకందించే సేవలే గుర్తింపునిస్తాయని ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో బదిలీపై వెళ్లిన ఈఓపీ ఆర్డీ ప్రసాద్ పండా, మండల పరిషత్ ఏఓ ప్రసాదరావును బుధవారం సన్మానించారు. ఎంపీడీఓ విశ్వేశ్వరరావు, ఈఓపీఆర్డీ రేణుక, ఏఓ చిన్నమ్ముడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జేవీకే కిట్లు పరిశీలన



జేవీకే కిట్లును పరిశీలిస్తున్న డిప్యూటీ ఈఓ

సారవకోట: జగనన్న విద్యా కానుక కిట్లు మండలంలోని ప్రతీ పాఠశాలకు తరలించాలని టెక్కలి డివిజన్ డిప్యూటీ ఈఓ గార పగడాలమ్మ సూచించారు. మండల కేంద్రంలో ఎమ్మార్సీకి చేరిన జేవీకే కిట్లును బుధవారం పరిశీలించారు. జేవీకే కిట్లుకు సంబంధించిన ప్రతీ వస్తువును విభజించి పాఠశాలలకు వీలైనంత త్వరగా పంపించాలన్నారు. హెచ్ఎంలు కిట్లును తీసుకున్న వెంటనే స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయడంతోపాటు కేటాయించి యాప్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. సీఆర్పీలు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ



హనుమంతరావు

సారవకోట: సారవకోట తహసీల్దార్‌గా హనుమంతరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ప్రవల్లికా ప్రియ సాధారణ బదిలీల్లో టెక్కలి వెళ్లారు. కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హనుమంతరావును సారవకోట తహసీల్దార్‌గా నియమించారు. ఇక్కడ డిప్యూటీ తహసీల్దార్‌గా మధుబాబు బాధ్యతలు స్వీకరించారు.

ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్‌గా రాధాకృష్ణ



రాధాకృష్ణ

పాతపట్నం: మెళియాపుట్టి ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్‌గా ఎం.రాధాకృష్ణ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈయన పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన ఎం.వసంతరావు పార్వతీపురం మాన్యం జిల్లా పి.కొనవసల ఏకలవ్య పాఠశాలకు బదిలీపై వెళ్లారు. రాధాకృష్ణకు పాఠశాల సిబ్బంది అభినందించారు.


పార్కింగ్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం



ఎండలో ఉన్న వాహనాలు

ఆమదాలవలస: శ్రీకాకుళం రోడ్ (ఆమదాలవలస) రైల్వే స్టేషన్ ఆవరణలో గల వాహన పార్కింగ్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని విశాఖ డీఆర్ఎం బుధవారం రాత పూర్వక సమాధానం ఇచ్చారు. పార్కింగ్ ప్రాంతంలో పైకప్పు లేకపోవడంతో వాహనాలు ఎండకు ఎండుతూ, వానకు తడవడంతో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారని, వాహనాల్లో పెట్రోల్ పూర్తిగా ఆవిరి అయిపోతుందని ఆమదాలవలస సిటిజన్ ఫోర్ జనరల్ సెక్రెటరీ బొడ్డేపల్లి మోహన్‌రావు గతంలో విశాఖ డీఆర్ఎంకు ఫిర్యాదు చేశారు. దీనిపై డీఆర్ఎం స్పందించారు. కొద్దిరోజుల్లోనే అమృత్ భారత్ కింద శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్ సర్క్యులేటింగ్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు



గాయపడిన సూర్యనారాయణ

జలుమూరు: జోనంకి పంచాయతీ పరిధి గంగాధరపేట జంక్షన్ వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అబ్బాయిపేట గ్రామానికి చెందిన కూన సూర్యనారాయణ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. గంగాధరపేటలోని ఓ దుకాణం వద్ద సామగ్రి కొనుగోలు చేసి తిరిగి ఇంటికి వెళ్తున్నారు. చల్లవానిపేట నుంచి సారవకోట వెళ్తున్న కారు బలంగా ఢీకొట్టింది. తలకు, వంటికి తీవ్రంగా గాయాలయ్యాయి. 108లో నరసన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సిక్కోలు రైతు బాంధవుడు బొడ్డేపల్లి

- జిల్లా అభివద్ధిలో రాజగోపాలరావు సేవలు చిరస్మరణీయం
- స్పీకర్ తమ్మినేని సీతారాం



బొడ్డేపల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ ఎమ్మెల్యే సత్యవతి

ఆమదాలవలస రూరల్: మాజీ ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు జిల్లాకు చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని అక్కులపేటలో మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డేపల్లి రమేష్ అధ్యక్షతన రాజగోపాలరావు శతజయంతి ఉత్సవాలను బుధవారం నిర్వహించారు. బొడ్డేపల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనతరం ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ మాట్లాడుతూ ప్రజాసేవలో రాజకీయ లెజెండ్‌గా పేరుపొందిన రాజగోపాలరావు ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆరు పర్యాయాలు శ్రీకాకుళం ఎంపీగా ఎన్నికై జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి చేసిన కృషి వల్ల జిల్లా అభివృద్ధి పథంలో నడిపించడానికి అవకాశం కలిగిందని, అందుకే ఆయన రైతు బాంధవుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. శ్రీకాకుళాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయించి, కేంద్ర ప్రభుత్వం వద్ద వెనుకబడిన జిల్లాగా గుర్తించి నిధుల మంజూరుకు కృషి చేశారని తెలియజేశారు. ఆమదాలవలసలో సహకార చక్కెర ఫ్యాక్టరీ ఏర్పాటు, నైరా, రాగోలు, ఆమదాలవలసలో వ్యవసాయరంగ పరిశోధనా కేంద్రాలు నిర్మించడంలో ఆయన చేసిన సేవలను వివరించారు. వంశధార ప్రాజెక్టుకు అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి సంజీవయ్యతో శంకుస్థాపన చేసిన ఘనత బొడ్డేపల్లికి దక్కుతుందన్నారు. ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి బీఆర్ఆర్‌గా నామకరణం చేయడంతో ఆయన కృషికి తగిన ఫలితం లభించిందన్నారు. రాజగోపాలరావు శతజయంతి ఉత్సవాలు చేయడానికి అనుమతులు కోరిన వెంటనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక జీఓను విడుదల చేయడంతో కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో రాజగోపాలరావు విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జూన్ 15, 16 తేదీల్లో పాఠశాలలు, కళాశాలల్లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ 21న శ్రీకాకుళంలోని ఎన్టీఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల మైదానంలో ఉత్సవ ముగింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి, మాజీ జెడ్పీటీసీ బొడ్డేపల్లి మాధురి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, కళింగ సేవా సంఘం జాతీయ అధ్యక్షుడు పాట్నూరు సూర్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు చింతాడ రవికుమార్, సువ్వారి గాంధీ, సువ్వారి నేతాజీ, జేజే మోహనరావు, మాజీ ఎంపీపీ బొడ్డేపల్లి గోవిందగోపాలం, సర్పంచ్‌లు బొడ్డేపల్లి వసుమతి, గౌరీపతి, సనపల అన్నాజీరావు, చింతాడ రామ్మోహనరావు, బొడ్డేపల్లి యామిని, బొడ్డేపల్లి జ్యోత్స్న, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సద్వినియోగం చేసుకోవాలి



నట్టనివారణ మందుల పంపిణీని పరిశీలిస్తున్న ఏడీ కరుణాకరరావు

పాతపట్నం: గొర్రెలు, మేకల పెంపకందారులు వైఎస్సార్ పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.కరుణాకరరావు అన్నారు. మండలంలోని కొరసవాడ గ్రామంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ లోగా పశుబీమా పథకానికి సంబంధించి సంవత్సరానికి రూ.36, రెండేళ్లకు రూ.54, మూడేళ్లకు రూ.75 చెల్లించాలన్నారు, లబ్ధిదారుడు 20 శాతం ప్రీమియం చెల్లిస్తే.. ప్రభుత్వం 80 శాతం ప్రీమియం చెల్లిస్తుందన్నారు. పశువైద్యుడు పి.అనిల్ కుమార్, చినబాబు, పాడి రైతులు, గొర్రెల పెంపకందారులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



శ్రీనివాసరావును సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

కొత్తూరు: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని సంతకవిటికి చెందిన ప్రముఖ ప్రవచనకర్త యాలాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తూరులోని రామాలయం ఐదో వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించి ఆధ్యాత్మిక ప్రవచనాలు మంగళవారం రాత్రితో ముగిశాయి. ఈ సందర్భంగా ప్రవచనకర్త శ్రీనివాసరావును ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు సత్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు లోతుగెడ్డ తాతబాబు, పెద్దిన విశ్వనాథం, భగవాన్ నాయుడు, పాగిరి రవి, మన్మథరావు, లంకవలస రమణయ్య పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత ఇచ్ఛాపురం



విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న నిర్వాహకులు, నాయకులు

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత 15 రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజేతగా ఇచ్ఛాపురం ఎఫ్‌సీసీ జట్టు నిలిచింది. ఈ టోర్నీలో 18 జట్టు పాల్గొన్నాయి. ఫైనల్‌కు ఇచ్ఛాపురం ఎఫ్‌సీసీ, కవిటి జట్లు చేరుకున్నాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన ఇచ్ఛాపురం జట్టు 18 ఓవర్లలో 180 పరుగులు చేసింది. 181 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కవిటి జట్టు 18 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 130 పరుగులు చేసింది. విన్నర్ జట్టుకు ట్రోఫీని వైఎస్సార్‌సీపీ నాయకులు చింతు రామారావు, గుప్త, నరసన్నపేట సర్పంచ్ శంకర్ అందజేశారు. టోర్నీ నిర్వాహకులు డేవిడ్, నక్క రాము, రాకేష్, అల్లంశెట్టి రవి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


సమస్యలపై తక్షణమే స్పందించాలి



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి కరుణాకరరావు

పాతపట్నం: జగనన్నకి చెబుదాం కార్యక్రమం ద్వారా వచ్చిన స్పందన దరఖాస్తులను పరిశీలించి సరైన పరిష్కారం వచ్చేలా మండల అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి మంచు కరుణాకరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో జగనన్నకి చెబుదాం కార్యక్రమంపై బుధవారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు.. సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. 1920 ఫోన్ ద్వారా సమస్యలు చెబితే తక్షణమే ఆయా శాఖల అధికారులు స్పందించాలన్నారు. తహసీల్దార్ రవిచంద్ర, వైద్యుడు శ్రీధర్, ఏఎస్ఐ శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ ప్రసాద్ పండా, హౌసింగ్ ఏఈ భాస్కరరావు పాల్గొన్నారు.

కొత్తూరు పీఏసీఎస్ పరిశీలన



పీఏసీఎస్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీసీఓ సుబ్బారావు

కొత్తూరు: కొత్తూరు పీఏసీఎస్ కార్యాలయాన్ని జిల్లా సహకారశాఖ అధికారి ఎస్.సుబ్బారావు బుధవారం పరిశీలించారు. సంఘం నిర్వాహణకు సంబంధించిన ఆర్థిక, ఆర్థికేతర రికార్డులను పరిశీలించారు. అనంతరం సంఘం చైర్మన్ చింతాడ సూర్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సంఘం ఉద్యోగుల పనితీరుపై ఆరా తీశారు. సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం సంఘం చైర్మన్‌తో కలిసి సంఘానికి చెందిన గొదాంలను పరిశీలించారు. గొదాంకు కొత్తూరు మండలం పరిషత్ నుంచి రూ.5,30,000, జిల్లా సివిల్ సప్లయ్ నుంచి రూ.1.76,400 అద్దె బకాయి ఉన్నట్లు గుర్తించారు. బకాయిలు చెల్లించాలని ఆయా శాఖల అధికారులకు నోటీసులు జారీ చేయాలని సంఘం సూపర్‌వైజర్ ధర్మారావు, సీఈఓ కృష్ణారావుకు ఆదేశించారు. టెక్కలి ఎస్‌డీఏ ల్‌సీఓ కె.రవికిశోర్, పీఆర్‌జేఓఎస్‌డీ శ్రీనివాసరావు, డీసీసీబీ ఏజీఎం రామకృష్ణ ఉన్నారు.

సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎమ్మెల్యే రెడ్డి శాంతిని సత్కరిస్తున్న ఉత్సవ హెడ్ కమిటీ సభ్యులు

పాతపట్నం: పాతపట్నం నీలమణిదుర్గ అమ్మవారి ఉత్సవాలను (గత నెల 21 నుంచి 30వ తేదీ వరకు) విజయవంతం చేసిన జిల్లా అధికారులకు, ప్రజలకు, ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ధన్యవాదాలు తెలిపారు. స్థానిక అమ్మవారి ఆలయ సమీపంలో గల శ్రీనివాస కల్యాణ మండంలో ఉత్సవ హెడ్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠ్కర్, ఎస్పీ జీఆర్ రాధిక, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, విద్యుత్‌శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ ఎస్‌ఈలు పాతపట్నం పెద్దపండగలకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం, ఉత్సవ హెడ్ కమిటీ, పాతపట్నం ప్రజల సహకారంతో పండగలు విజయవంతం చేశామన్నారు. ఎమ్మెల్యేను ఉత్సవ హెడ్ కమిటీ సభ్యులు సత్కరించి జ్ఞాపికను అందజేశారు. పండగల్లో పాల్గొన్న వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులకు జ్ఞాపికలతో సత్కరించారు. ఎంపీపీ దొర సావిత్రమ్మ, సీఐ ఎం.వినోద్‌బాబు, విద్యుత్‌శాఖ డీఈఈ ప్రసాద్, తహసీల్దార్ రవిచంద్ర, అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

నేడు బద్రిలో గడపగడపకు మన ప్రభుత్వం

సారవకోట: మండలంలోని బద్రి గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ విశ్వేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది హాజరుకావాలని కోరారు.

నాడు-నేడుపై సమీక్ష..

రసన్నపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని స్కూళ్లల్లో అమలు అవుతున్న నాడు–నేడు పనులపై సమీక్ష జరగనుంది. ఈ మేరకు నరసన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, డీఈఓ తిరుమల చైతన్య, సంబంధిత ఇంజినీరింగ్ ప్రతినిధులు పాల్గొనున్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు సంఘీభావం

పొందూరు: పొందూరు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు జీతాలు పెంచాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సమస్యలను పరిష్కరించాలని గత ఏడురోజులుగా సమ్మె చేస్తున్నారు. శిబిరం వద్దే వంటావార్పు చేస్తున్నారు. భవిత పీపుల్స్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు బండారు జైప్రతాప్ కుమార్ బుధవారం శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.

పౌష్టికాహారం సకాలంలో అందించాలి



పెద్దింటివీధి అంగన్‌వాడీ కేంద్రంలో సరుకులను పరిశీలిస్తున్న పీఓ విమలారాణి

పాతపట్నం: అంగన్‌వాడీ చిన్నారులు, లబ్ధిదారులకు పౌష్టికాహారం సకాలంలో అందించాలని పాతపట్నం ఐసీడీసీ సీడీపీఓ టి.విమలారాణి అన్నారు. మండల కేంద్రంలోని పెద్దింటి వీధి, రత్నాలపేటలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. రికార్డులు, సరుకులను తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో చేసిన పోగ్రాంను పరిశీలించారు. అనంతరం మండలంలోని చంగుడి గ్రామంలో నాడు–నేడు ద్వారా నిర్మాణం చేపడుతున్న అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలించి సచివాలయ ఇంజినీర్‌తో మాట్లాడారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈదురుగాలుల బీభత్సం

- నేలకొరిగిన నాలుగు విద్యుత్ స్తంభాలు



ఈదురుగాలులతో వర్షం కురుస్తున్న దృశ్యం

సారవకోట: మండలంలో బుధవారం రాత్రి ఈదురుగాలుల బీభత్సంతో నాలుగు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. వెంకటాపురం, నౌతళ సమీపంలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగినట్లు విద్యుత్ శాఖ సిబ్బంది గుర్తించారు. మామిడి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

చంద్రబాబు మాటలు ప్రజలు నమ్మరు

- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



పోలాకి: సంక్షేమ పథకాల లబ్ధి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: చంద్రబాబు మాయమాటలు ప్రజలు నమ్మరని మాజీ డిప్యూటీ సీఎం, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. కోడూరు సచివాలయం పరిధిలోని ప్రకాశరావుపేట, అప్పారావుపేట కాలనీ, మగతపాడు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఢిల్లీ నుంచి గల్లీ వరకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సత్తా ఏంటో అందరికీ తెలుసన్నారు. కష్టాలను ఎలా అధిగమించాలో, దుష్టరాజకీయాలను ఎలా నిలువరించాలో సీఎం జగన్‌కు తెలుసన్నారు. తనపై నమ్మకం ఉంచి అధికారం అప్పగించిన ప్రజల పక్షాన సీఎం జగన్ నిలిచారన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చిన సీఎం జగన్‌ను చూసి మేధావులు సైతం మెచ్చుకుంటున్నారని, మళ్లీ ఆయనే సీఎంగా ఉండాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగి నాయుడు, ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు పైల మల్లేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు సాలిన నగేష్‌కుమార్, గురివెల్లి అప్పారావు, పైల చంద్రశేఖర్‌రావు, చింతాడ వెంకటరావు, కూన ఢిల్లీశ్వరరావు, పలువురు నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఎల్.ఎన్.పేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యమైందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. లక్ష్మీనర్సుపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పొందిన ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. నాలుగేళ్ల పాలనలో నవరత్నాల పథకాలను పక్కాగా అమలు చేసిన ఘనత జగనన్నకు దక్కిందన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో అర్హత కలిగి దరఖాస్తు చేసుకున్నవారికి ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయటం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు అందుకోవటంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే తెలియజేయాలన్నారు. ఆటో యజమానులు, టైలర్లు, కుల వృత్తులవారు, చిరు వ్యాపారులు, రైతులు, మహిళలు, విద్యార్థులు, స్వయం శక్తి సంఘాల మహిళలు.. ఇలా అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం సీఎం జగన్ ఎన్నో పథకాలు అమల్లోకి తీసుకువచ్చారన్నారు. ప్రతీ గ్రామ సచివాలయానికి రూ.20 లక్షల నిధులు మంజూరు చేశామన్నారు. ఉనికిని కాపాడుకునేందుకు చంద్రబాబు అనేక ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. 2014 ఎన్నికల ముందు ఆచరణ సాధ్యం కాని 600 హామీలు ఇచ్చి.. ఆరు హామీలు కూడా అమలు చేయలేదన్నారు. మరోసారి ప్రజలను మోసం చేసేందుకు టీడీపీ నాయకులు సిద్ధం అవుతున్నారని, వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని తెలియజేశారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, సర్పంచ్ ముగడ దివాకర్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెనుమజ్జి విష్ణుమూర్తి, పార్టీ నాయకులు ముగడ జనార్దన, ఆశోక్ పాణిగ్రాహి, లుకలాపు సుధీర్, లోచర్ల మల్లేశ్వరావు, బలగ గోవిందరావు, కొల్ల రాము, ముద్దాడ లక్ష్మణరావు, రామ్‌నాథ్ పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.



ఎల్.ఎన్.పేట: సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ప్రజాసంక్షేమానికి అగ్రస్థానం



మాట్లాడుతున్న తమ్మినేని చిరంజీవినాగ్

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్

సరుబుజ్జిలి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ తెలిపారు. మండలంలోని కొండవలస గ్రామంలో పల్లెబాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతోపాటు ప్రత్యేకంగా మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ హయంలో ఆమదాలవలస నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగినట్లు గుర్తుచేశారు. మహిళల కోసం ఆసరా, చేయూత, జగనన్న కాలనీలు, ఇంటి పట్టాలు మంజూరు చేశామన్నారు. గతమెన్నడూ లేనటువంటి సంక్షేమం ఈ ప్రభుత్వంలో జరుగుతుందని గుర్తుచేశారు. ప్రజలంతా ఒక్కతాటిపై నిలబడి పార్టీ విజయానికి తోడ్పాటు అందించాలని కోరారు. వైస్ ఎంపీపీ లావేటి అనిల్‌కుమార్, స్థానిక సర్పంచ్ లావేటి విశ్వేశ్వరరావు, మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, టీసీసెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ, ఎంపీటీసీ సభ్యుడు సురవరపు సింహాచలం, దకరవలస సర్పంచ్ తిరుపతిరావు పాల్గొన్నారు.

స్వల్పకాలిక వరి సాగుకు సిద్ధం



ట్రాక్టర్‌తో దుక్కి చేస్తున్న రైతు

ఎల్.ఎన్.పేట: మండలంలోని వంశధార నదీ తీర గ్రామాల్లో స్వల్పకాలిక వరి సాగుకు రైతులు పొలాలను సిద్ధం చేస్తున్నారు. ఖరీఫ్‌లో స్వల్పకాలిక వరి వంగడాలను ఎంపిక చేసుకుని సాగుచేస్తుంటారు. జూన్‌లో విత్తనాలు వేసుకుంటే అక్టోబర్ నాటికి పంట చేతికి అంది వస్తుందని రైతులు చెబుతున్నారు. అక్టోబర్‌లో పంట కోతలు పూర్తయిన తరువాత వాణిజ్య పంటలను సాగు చేస్తారు. వాణిజ్య పంటల్లో ప్రధానంగా మొక్క జొన్న, వేరుశనగ, హైబ్రీడ్ పెసర, కట్టిజనుము వంటి విత్తనాలు వేసుకుంటారు. స్వల్పకాలిక పంట తరువాత మరో పంట వేసుకునేందుకు వీలుగా ఉంటుందని లక్ష్మీనర్సుపేట, బసవరాజుపేట, పెద్దకోట, మిరియాపల్లి, వాడవలస తదితర గ్రామాలకు చెందిన రైతులు తెలిపారు.